


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 288 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 12 జనవరి 2025 | వెల : 4/-


### ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి

# నిర్మాణానికి శంకుస్థాపన



- గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం
- 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణం జరగాలన్న రేవంత్ రెడ్డి
- ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని సూచన

హైదరాబాద్

కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం దిశగా తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలను తీసుకోవాలని చెప్పారు. ప్రతిపాదిత స్థలంలో ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ ను సీఎంకు అధికారులు వివరించగా... అందులో మార్పులు, చేర్పులను రేవంత్ సూచించారు. 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసి ఆసుపత్రిని నిర్మించాలని చెప్పారు.

- మిగతా3లో

### ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం... కానీ!



- ఫార్ములా ఈ-కార్ రేసులో కేసు నమోదు చేస్తే లొట్టపీసు అనడమేమిటని కేటీఆర్‌పై ఆగ్రహం
- ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మంత్రి
- ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని వెల్లడి
- 57పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ



## ‘ఆప్-దా’ నుంచి ఫిబ్రవరి 5న విముక్తి

- ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయి
- ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత
- బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారిటీ
- ‘ఆప్-దా’ మేనిఫెస్టో తరహాలా ఉండదు
- మేము చేసేదే చెబుతాం”
- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా



### కేసీఆర్ ప్రభుత్వ

## దోపిడీపై చర్యలు

- మంత్రి ఉత్తమ్ షాకింగ్ కామెంట్స్
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డారు
- రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రత్యేక రెవెన్యూ వ్యవస్థ రాబోతోంది
- వీఆర్వో లు వీఆర్ఏలు రాష్ట్రంలో సుమారు 23 వేలమంది ఉన్నారని చెప్పారు. వాళ్లలో 16300 మంది రెవెన్యూశాఖలోకి రావటానికి దరఖాస్తులు చేసుకున్నారు

### ఆ తర్వాతే

# మంత్రివర్గ విస్తరణ


- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నాం
- సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తాం
- ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తాం
- కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుంది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు పీసీసీ చీఫ్. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు

- మిగతా3లో



## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు

- రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు
- ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడను
- అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తాం
- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు



# సీఎం రేవంత్ జిల్లాల బాట

- వాటిపై ప్రత్యేక దృష్టి
- సంక్రాంతి తర్వాత పథకాలపై స్పీడ్ పెంచేలా ప్లాన్
- ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్
- ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం
- పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నారు
- జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం

హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్.. కొత్త పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నారు తెలంగాణ సీఎం. అందుకు కోసం జనవరి 26 తర్వాత జిల్లాల బాట పట్టనున్నారు. జిల్లాలో తిరుగుతూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త పథకాల అమలుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత పథకాల పై స్పీడ్ పెంచేలా ప్లాన్ సిద్ధం చేశారు. రైతు భరోసా, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లపై సీఎం రేవంత్

- మిగతా3లో



### పల్లెలకు కదిలిన జనం..

## బస్సులు, ట్రైన్‌లు ఫుల్

- మరోవైపు బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో కూడా ప్రయాణికుల సందడి
- సొంతూళ్లకు వెళ్లే వారితో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్‌లు కళకళలాడుతున్నాయి
- పెద్ద సంఖ్యలో ప్రజలు పల్లెబాట పట్టడంతో బస్సులు, రైళ్లన్నీ ఫుల్

హైదరాబాద్

సంక్రాంతి పండుగ సందర్భంగా స్కూళ్లకు వరుసగా సెలవులు రావడంతో హైదరాబాద్ ప్రజలు పల్లెలకు బయలుదేరారు. సొంత వాహనాలు ఉన్న వారు నిన్నటి నుంచే సొంతూళ్లకు పయనమయ్యారు. మరోవైపు బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో కూడా ప్రయాణికుల సందడి నెలకొంది. సొంతూళ్లకు వెళ్లే వారితో

- మిగతా3లో

# ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోడీ 'జాట్ సమాజానికి' ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా ఓబీసీ జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, ఓబీసీలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని ఓబీసీలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరులు అభిప్రాయాన్ని తీసుకుంటారు. అభిప్రాయాలను స్వీకరించిన



తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టపరమైన అంశాలను పరిశీలిస్తారు.దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు. దేశంలోని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దానిని రాష్ట్రపతికి పంపుతారు.రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత, బిల్లుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఆ తరువాత ఆ కులం ఓబీసీ జాబితాలో చేర్చబడుతుంది.

**బీజేపీ సీఎం అభ్యర్థి ఆయనే.. కేజ్రీ వెల్లడి**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై 'ఆప్' కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన క్లెయిమ్ చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా రమేష్ బిధూరిని అధికారికంగా ఆ పార్టీ ఒకటి, రెండ్రోజుల్లో ప్రకటించనున్నట్టు తనకు తెలిసిందని కేజ్రీవాల్ చెప్పారు. "రమేష్ బిధూరిని సీఎం అభ్యర్థిగా ఒకటి రెండ్రోజుల్లో బీజేపీ ప్రకటించనున్నట్టు మాకు సమాచారం ఉంది. రమేష్ బిధూరికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక ఎంపీగా ఆయన ఢిల్లీ అభివృద్ధికి ఏం చేశారో, ఢిల్లీ పట్ల ఆయన విజన్ ఏమిటో చెప్పాలి" అని కేజ్రీవాల్ తెలిపారు. అధికారంగా బిధూరి పేరు ప్రకటించిన తర్వాత బీజేపీ, ఆప్ ముఖ్యమంత్రుల మధ్య ఢిల్లీ ప్రజల ముందు డిబేట్ కూడా ఉండాలని అన్నారు.

**15 రోజుల్లో 13,000 మంది కొత్త ఓటర్లు**

అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలో కొత్తగా భారీ సంఖ్యలో ఓటర్లు నమోదు కావడంపై కేజ్రీవాల్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. గత డిసెంబర్ 15, జనవరి 8వ తేదీ మధ్య 15 రోజుల కాలంలో 13,000 కొత్త ఓటర్లు వచ్చి చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి కొత్త ఓటర్లను తెచ్చారని, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు బిజేపీ పథకం ప్రకారం ముందుకు వెళ్తోందని ఆరోపించారు. "ఇంత తక్కువ వ్యవధిలో 13,000 కొత్త ఓటర్లు ఎలా ప్రత్యక్షమయ్యారు. ఫేక్ ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం యూపీ, బీహార్ నుంచి ఈ ఓటర్లను పట్టుకొచ్చారు. ఈ చర్య ఎన్నికల ప్రక్రియలను బలహీనపరుస్తుంది" అని ఆయన అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు.

# బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

**భోపాల్ :** సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి



సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆయన భారీగా డబ్బు సంపాదించారు. తన తండ్రి సంపాదించిన డబ్బు ద్వారా బీడీల వ్యాపారం చేసిన రాథోడ్.. ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగాడు. చివరికి ఐటీ అధికారులకు ఇలా చిక్కాడు.

## గుల్మార్గ్‌ను కప్పేసిన మంచు దుప్పటి.. ఎంజాయ్ చేస్తున్న టూరిస్టులు



శీతాకాలం కావడంతో హిమాలయాలకు అనుకుని ఉన్న జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో జోరుగా మంచు కురుస్తున్నది. దాంతో ఆయా రాష్ట్రాల్లోని పలు పర్యాటక ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. దాంతో పర్యాటకులు ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఒకవైపు ఎండ, మరో వైపు మంచుతో కూడిన మిక్స్‌డ్ ఎన్విరాన్ మెంట్‌ను టూరిస్టులు ఆస్వాదిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో మంచు కురుస్తున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు. జోరుగా మంచు పడుతుండటంతో పరిసర ప్రాంతాలన్నీ ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. దాంతో ఇవాళ గుల్మార్గ్‌కు వెళ్లిన పర్యాటకులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. గుల్మార్గ్‌లో టూరిస్టులు ఎంజాయ్ చేస్తున్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

# ఆగని సైబర్ దాడులు


**ముంబై :** మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటు న్నారు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజు కు పెరిగిపోతుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ. 1.5 కోట్లు పోగొట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి




పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయోగించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్ చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు. అలాగే వృద్ధురాలి పేరిట ఉన్న పార్శిల్‌లో వృద్ధురాలి ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్టు, క్రెడిట్ కార్డు, 2000 అమెరికన్ డాలర్లు, అక్రమ వస్తువులు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా వృద్ధురాలిపై మరికొన్ని ఆరోపణలు చేశాడుఆ తర్వాత వృద్ధురాలి నుంచి డబ్బులు వసూలు చేయాలనే లక్ష్యంతో మోసగాళ్లు పలు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించారు. ఆడియో కాల్‌తో పాటు, ఉన్నతాధికారుల వేషధారణతో వీడియో కాల్ ద్వారా వృద్ధురాలిని సంప్రదించారు. ఆ తర్వాత అరెస్ట్ రిపోర్టుతో సహా పలు పత్రాలను బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధురాలు వారి సూచనల మేరకు రూ. 1.51 కోట్లను మోసగాళ్లకు పంపించింది. ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. మీ బ్యాంకు ఏటీఎం బ్లాక్ అయ్యిందనే, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల సాకులు చెబుతూ జనాలను నిలువునా దోచుకుంటున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. అందువల్ల, ఎవరైనా మిమ్మల్ని ఈ విధంగా సంప్రదిస్తే, ఏ కారణం బ్యాంక్ ఖాతా వివరాలు, డబ్బు లావాదేవీలు వంటి వివరాలు చెప్పవద్దు. పోలీసులు, ఆదాయపన్ను అధికారులమంటూ కాల్స్ చేసిన స్పందించవద్దు. ముఖ్యంగా బ్యాంకుల పేరుతో ఎవరు కాల్ చేసి వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లో చెప్పవదని పోలీసులు సూచిస్తున్నారు. అలాగే కేవైసీకి సంబంధించి వివరాలు, ఓటీపీలు అస్సలు చెప్పకండి. లేకుంటే తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉంది.

## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 'ఆప్'ను విపత్తు (ఆప్-దా)గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించినప్పటి నుంచి బీజేపీ నేతలు ఆ పదాన్ని విరివిగా వాడుతున్నారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాకుండా ఆయన పార్టీకి కూడా విపత్తేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఒక చెడు




రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత అని విమర్శలు గుప్పించారు. శనివారంనాడిక్కడ జేఎల్ఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్"లో అమిత్‌షా పాల్గొన్నారు. "ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదంటూ స్లమ్ వాసుల ఆవేదన, ఆగ్రహం బీజేపీ ఆలకించింది. మీ సమస్యలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి మోదీ ముందుకు తీసుకెళ్లింది. ఆ సమస్యలన్నింటికీ ఉపశమనం మా మేనిఫెస్టిలో ఉంటుంది. బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారిటీ. 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు. మేము చేసేదే చెబుతాం" అని అమిత్‌షా అన్నారు.

**ఫిబ్రవరి 5తో విపత్తు వీడుతుంది**

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగే ఫిబ్రవరి 5వ తేదీతో 'ఆప్-దా' నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందని అమిత్‌షా జోస్యం చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించిన వాళ్లే (ఆప్) అవినీతి రికార్డులన్నింటినీ బద్ధలు కొట్టారని, ఢిల్లీకి 'ఆప్' ఒక విపత్తు అయితే, అరవింద్ కేజ్రీవాల్ సొంత పార్టీకి (ఆప్)కి కూడా విపత్తేనని వ్యాఖ్యానించారు.

## రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చు

**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్‌ఎస్ అధ్యక్షుడు రాజ్ థాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన థాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. 'గతంలో



ఉద్ధవ్ థాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ థాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ థాక్రే శత్రువు కాదు' అని అన్నారు. కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ థాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.

## ఈసారి పొత్తుల్లేవు, సోలోగానే పోటీ



**ముంబై:** 'ఇండియా' కూటమిలో ఉద్రికతల వేళ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి శివసేన కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ శనివారంనాడు ప్రకటించారు. ఇదే విషయాన్ని నాగపూర్ పార్టీ చీఫ్ ప్రమోద్ మన్మోడేతో ఇప్పుడే చర్చించినట్టు చెప్పారు. "ముంబై, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేము సొంతంగానే పోటీ చేస్తున్నాం. ఏది జరిగితే అది జరుగుతుంది. మేము మా అంతగా మేమే పోటీకి వెళ్లాలని నిశ్చయించుకున్నాం. నాగపూర్‌లో సొంతంగానే పోటీ చేస్తాం. ఉద్ధవ్ థాకరే సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడే సిటీ శివసేన చీఫ్ ప్రమోద్ మన్మోడేతో దీనిపై చర్చించా" అని మీడియాతో మాట్లాడుతూ రౌత్ చెప్పారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని, ఆ ప్రభావం పార్టీపై, ప్రధానంగా పార్టీ ఎదుగుదలపై పడిందని రౌత్ అన్నారు. ఆ దృష్ట్యా మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, నాగపూర్ పంచాయతీ ఎన్నికల్లో సొంతంగానో పోటీ చేసి పార్టీని పటిష్టం చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.

**కాంగ్రెస్‌దే బాధ్యత**

2024 సార్వత్రిక ఎన్నికల కోసం 'ఇండియా' కూటమి ఏర్పాటు చేసిన మాట నిజమని, అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత కూటమి ఒక్కసారి కూడా సమావేశం కాలేదని రౌత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి సమావేశానికి పిలుపునివ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. 'ఇండియా' కూటమి ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. కూటమిలో భాగస్వాములైె కాంగ్రెస్, ఆప్ ఇప్పుడు ప్రత్యర్థులుగా ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తలబడుతున్నాయి. దీనికితోడు కూటమిలో భాగస్వాములుగా ఉన్న అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ, మమతా బెనర్జీ టీఎంసీ బహిరంగంగానే ఢిల్లీ ఎన్నికల్లో 'ఆప్'కు మద్దతు ప్రకటించాయి.

## చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి.. జర్నలిస్ట్‌లకు ప్రధాని మోదీ సూచన

జర్నలిస్ట్ మిత్రులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. ప్రస్తుతం చలికాలం దృష్ట్యా అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. కారు దిగి నేరుగా



జర్నలిస్ట్‌ల వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్‌లతో మాట్లాడారు. ముందుగా వారందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ చలికాలంలో మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి అంటూ సలహా ఇచ్చారు. అనారోగ్యం బారిన పడకుండా తలను కప్పుకోండి అంటూ సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..జాగ్రత.!

**రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్**

**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)**సంక్రాంతి పండుగకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రామయంపేట సర్కిల్ పరిధిలోని సీఐ వెంకటరాజా గౌడ్ సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో రామాయంపేట సర్కిల్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ. ప్రజలు కూడా తమ కాలనీలో, ఇళ్లు,పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో,కారులలో పెట్టడం చేయరాదన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి,రోడ్లపై నిలుపరాదు. బీరువా,లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్,పాల వారిని రావద్దని చెప్పాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే



దొంగలు అపహరిస్తారు.ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది.ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన,నాణ్యమైన తలుపులతో పాటు హైఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా.? లేరా.? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను,వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా రామాయంపేట సీఐ నెంబర్ 87126 57933. ఎస్సై నెంబర్ 9490617051. కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# నవయుగ వైతాళికుడు సనాతన ధర్మ రక్షకుడు వివేకానంద

**భారత దేశ సంస్కృతి పునర్ నిర్మాణ కర్త..**
**యువతలో దేశభక్తి ధర్మ రక్షణ అందించిన ఘనుడు..**
**ప్రపంచంలో భారతీయ ధర్మాన్ని విస్తరించిన ధర్మయోగి..**
**నేటికీ నాటికి చరిత్ర పుటలలో సజీవ సంస్కరణ కర్త..**
**ప్రపంచ యువజనులకు మార్గదర్శకుడు..**

**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)** విశ్వంలోని ధృవ తారలు నేలకు దిగివచ్చి ప్రపంచం నాగరికత నైతిక విలువలు అధోగతి పడుతున్నప్పుడు.అవతార పురుషుల ఈ సమాజాన్ని సన్మార్గంలో సనాతనం వైపు మళ్లించి ఎలా వచ్చారో అలానే కొద్ది కాలంలోనే అదృశ్యమవుతారు.వారే విశ్వంతర సంస్కర్త మహా పురుషులవుతారు.పుట్టుకతోనే తమ ప్రతిభను ప్రకటించి ప్రపంచానికి జ్ఞాన బోధ చేయడమే కాకుండా పునర్నిర్మాణ ధర్మాన్ని ముందుకు నడిపించే రతాన్ని నిర్మించి దానిని ఎల్లవేళలా సంస్కరణలు జరిగే విధంగా శాశ్విత నిర్మాణాన్నిచేపట్టే ధర్మ యోగులు,మహాయోగులు ఎందరో భారతదేశాన్ని ఉద్ధరించడమే కాకుండా ఇక్కడి నుంచే జగద్గురువుగా ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తారు. వారిలో ఎందరో గౌతమ బుద్ధుని మొదలుకొని ఆదిశంకరుడు అతి చిన్న వయసులోనే దేశం నలువైపులా సనాతన ధర్మ మఠాలను నిర్మించి ఇప్పటికీ భారత దేశంలో జ్ఞాన జ్యోతిని సనాతన ధర్మాన్ని ఉజ్వలంగా ప్రకటింప చేస్తున్నారు. నవయుగంలో ప్రత్యర్థ్య నాగరికతలు భారతదేశంలో పెచ్చరెల్లి యువత ఆనాటి పాలకులు ప్రాత్యాతుల ముందు మోకరిల్లి అధమ మతాల వైపు పరిగెత్తుతూ సనాతన ధర్మాన్ని భారతీయ వైదిక జ్ఞాన యోగ విధానాలను విడనాడే సమయంలో ఒక ధ్రువతారగా బెంగాల్ రాష్ట్రంలో పుణ్య దంపతులకు అధిక సంతానంలో కూడా తాను ఒకరిగా జన్మించి ఒక మహాత్ముని గురువుగా తానే ఎంచుకొని అతని నుండి పొందిన బోధను జ్ఞానముగా మలిచి భారతీయ సనాతన వైదిక యోగా శాస్త్రముల అవపాసన పట్టిన అపర పరమేశ్వరుడుగా పేరుపొందిన నరేంద్రుడు అతడే వివేకానందుడిగా భారత సంస్కృతి పునర్నిర్మాణ కర్తగా ఆసేతు హిమాచలం పర్యటించి యువతను బలహీనులు కాకండి అనుకుంటే బలవంతులుగా ఎదుగుతారని ఉద్బోధతో పాటు దేశానికి కావాల్సిన యువత ఇనుప కండరాలు ఉక్కు నరాలుతో సామాజిక ధార్మిక సనాతన యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చిన వివేకానందుడు ఒక మహాయోగి. కాకుండా ఒక ప్రవక్తగా అతని మాట ఒక బ్రహ్మాస్త్రంగా ఆనాటి ప్రజలను ప్రభుత్వాలను శాసించింది ఆయన ఉద్బోధలు ఇక భారతదేశానికే కాకుండా ప్రపంచానికి అనుసరణీయ యోగంగా మారడం ఇప్పటికీ కూడా ప్రపంచంలో రామకృష్ణ మిషన్ ద్వారా అతని మార్గం అద్భుతమైన మార్గమని యుగాలు మారిన వివేకానందుని మార్గం.ఆధ్యాత్మిక కథతో పాటు సామాజిక దేశభక్తి సర్వ మానవత్వ సౌభ్రాత్మక బోధనలు ఎల్లప్పుడు ఆర్చంద్ర తారార్కం కొనసాగుతూనే ఉన్నాయి.కొన్ని సాగుతాయని కూడా మనం చెప్పగలం వివేకానందుని చిన్నప్పటి పేరు నరేంద్రుడు అధిక సంతానం కుటుంబంలో జన్మించి దారిద్రాన్ని కూడా అనుభవించిన ఆయన జ్ఞానాన్ని చిన్నతనం నుండే ప్రకాశించింది.ఆయన ఏకసంతాగ్రహిగా ఒకేసారి చదవగానే పూర్తిగా దాన్ని మళ్ళీ చెప్పేవాడని ఆయన చరిత తెలుపుతుంది. గ్రంథాలయంలో ప్రతిరోజు ఎన్నో గ్రంథాలను పుస్తకాలను అవపాసన పట్టేవాడు.కానీ ఆయనకు దేవుడు ఉన్నాడని నమ్మకం ఏమాత్రం లేకపోయేది. అందుకే ప్రతి వారితో వాదించేవాడు కానీ మహావిష్ణు అవతారంగా రామకృష్ణ పరమహంస అతనికి



తారస పడ్డప్పుడు అలాగే వాదించాడు.నీవు దేవుని చూపగలవా చూపితే నీ దగ్గర జీవితాంతం శిష్యరికం చేస్తానని అంటారు.సరే నీకు చూపిస్తాను పానీ అతన్ని ఒక నదిలో నొక్కి పట్టి అలాగే ఉంచుతాడు. అప్పుడు నరేంద్రుడు అమ్మో నేను చచ్చిపోతాను అన్నప్పుడు అతనిపై చావు ఏది చూపించు అంటాడు నీకు కనిపించని ఏవైనా లేవనడం తప్పని భగవంతుడు సాధన చేస్తే కనిపిస్తాడని,తెలపడంతో రామకృష్ణునికి ప్రధాన శిష్యుడుగా మారడమే కాకుండా సనాతన ధర్మాన్ని పునర్ నిర్మించడానికి యువతలో దేశభక్తితో పాటు ఆధ్యాత్మికత భారత సనా ధర్మ రక్షణ కల్పించడానికి ఆయన దేశాటన చేయడంతో పాటు మహా శ్రేయుడు తిలక్ కూడా కలిసిన అతని ద్వారా అనేక విషయాలను చర్చించాడు.కానీ అదే సమయంలో అమెరికాలోని చికాగా నగరంలో సర్వమత సమ్మేళనం జరుగుతుందని,అందులో పాల్గొని భారతీయ సనాతన ధర్మ ప్రచారం చేయాలని నిర్ణ ఎంచుకున్నాడు కానీ ఆ కాలంలో అమెరికా వెళ్లడం అంతా తేలిక కాదు.ఎంత జ్ఞాని అయిన దరిద్రంతో పోరాడుతున్న నరేంద్రుడికి ఒక మహారాజు సాయంతో ఓడలో అమెరికా ప్రయాణమయ్యాడు.ఆ సమావేశంలో చివరగా మాత్రమే వివేకానందునికి సమయం కొద్దిగా మాత్రమే కేటాయించారు. కానీ ఆ కొద్ది సమయాన్ని ఆయన మాట్లాడిన మాటలకు కొన్ని గంటలు కూడా కేటాయించడం ఆయన యొక్క గంభీర ఉపన్యాసానికి ఉదాహరణ.ఆయన వేదికను ఎక్కగానే ప్రపంచ సోదర సోదరీ నీలాల అంటూ మాట్లాడడంతో ఒక్కసారిగా సభలో కరతాల ధ్వనులు మిన్నంటాయి.అంతేకాకుండా భారతదేశం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కర్త అని ఉద్బోధించారు. గంగా యమున హిమాలయాల గురించి అద్భుతంగా వర్ణించారు వేదాలు ఉపనిషత్తులు యోగా శాస్త్రాల గురించి విస్తారంగా వివరించారు.కొన్ని గంటల వరకు కూడా అతని ఉపన్యాసాన్ని వింటూ ప్రాచత్యులు అబ్బురపడమే కాకుండా అతనికి ఘన స్వాగతాళిచ్చారు.అమెరికాలో అనేకమంది వారి ఇండ్లకు ఆహ్వానించి అతనితో జ్ఞాన బోధ పొందారు. ఈ విధంగా వివేకానందుడు ప్రపంచానికి జ్ఞానబోధ ధర్మబోధ అందించడం యువతకు ప్రత్యేకంగా అనేక సూచనలతో పాటు మానవ సేవే మాదవ సేవయన్ని దరిద్ర నారాయణలను ఉద్ధరించాలని యువత దేశభక్తితో పాటు వ్యాయమం చేసి వీరులుగా ధ్యానం పొంది కర్మ వీరులుగా ఎదగాలని ఉద్దేశించారు. కన్యాకుమారిలో ప్రత్యేక పాదములు నిర్వహించారు. 38 సంవత్సరాల వయసులో సముద్రం మధ్యలో ధ్యానాన్ని నిర్వహిస్తూ పరమాత్మలో ఐక్యమయ్యారు. ఆయన జన్మదినాన్ని యువజన ఉత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించి అనేక యువజన కార్యక్రమాలను చేపట్టడానికి వివేకానందుని బోధనలు మార్గాన్ని అనుసరించమని అంతరించాలని ప్రకటించింది.

## సీఎం రేవంత్ జిల్లాల బాట

-మొదటిపేజీ తరువాయి

ఫోకస్ పెట్టారు. పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ.8 వేల 6 వందల కోట్లను సిద్ధం చేసింది సర్కార్. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం అందజేయనున్నారు. దీని ద్వారా దాదాపు 12 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు లబ్ధి చేకూరనుంది.

వీటితో పాటు జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో అనేక మంది పేదలు ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి. వారి కోరిక నెరవేరేలా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం సూచనలు చేశారు. "జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తా.. ఆకస్మిక తనిఖీలు చేస్తాను" అంటూ అధికారులు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

## ఆ తర్వాతే మంత్రివర్గ విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 20 ఏండ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

-మొదటిపేజీ తరువాయి

ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనెక్టివిటీ రోడ్లు ఉండాలని అన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర సదుపాయాలను అవసరమైనంత మేర కల్పించాలని చెప్పారు.

## నోటీసులతో హైడ్రా సరేనా

**హైదరాబాద్ :** హైడ్రా అధికారులు తొలుత హడావిడి చేశారు. దానిని చూసి అందరూ నిజమేనని అనుకున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలన్నీ కూలిపోతాయని భావించారు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకుంటే అనేకమంది రాజకీయ నాయకులు అక్రమ కట్టడాల జోలికి ఇక హైడ్రా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. బిల్డర్లు, సాధారణ ప్రజలకు చెందిన ఆస్తులపై మాత్రమే హైడ్రా బుల్ డోజర్లు దూసుకెళుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కొత్తలో హైడ్రా అధికారులు చూపిన ఉత్సాహం మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. పైగా రాజకీయ నేతల ఆక్రమణలను కూడా వదిలేది లేదని చెప్పిన అధికారుల కనీసం వాటికి నోటీసులు ఇచ్చే ప్రయత్నం కూడా చేయకపోవడంతో వాటి కూల్చివేతలు భ్రమేనని తేలింది.. ఒవైసీకి చెందిన కళాశాల అక్రమ నిర్మాణమని గతంలో హైడ్రా అధికారులు ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి చెందిన కళశాల భవనాలు కూడా ఆక్రమణ చేసినవేనని నిర్ధారించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. కానీ కళాశాలలకు సెలవుల సమయంలో వాటిని కూల్చివేస్తామని, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం కూల్చివేయడం లేదని నాలుగైదు నెలల క్రితం ప్రకటించారు. జనం కూడా నిజమేనని అనుకున్నారు. ఇది రాజకీయంగా కూడా విమర్శలు పెద్దయెత్తున విమర్శించాయి. ఒవైసీ బ్రదర్స్ కూడా హైడ్రాపై నిప్పులు చెరిగారు. చెరువులను ఆక్రమించి నిర్మించారనుకుంటే ముందు సచివాలయాన్ని కూల్చివేయాలని కూడా వారు సవాల్ విసిరారుఅయితే ఇటీవల కాలంలో ఒవైసీ సోదరులు అధికార కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. రేవంత్, ఒవైసీ సోదరులు కలసి ఈ మధ్య ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యేలతో తాను సచివాలయంలో సమావేశమై అక్కడి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. అంత వరకూ ఓకే కానీ, ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత తామంతా భాయ్.. భాయ్ అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఇక హైడ్రా బుల్ డోజర్ రాజకీయ నేతల అక్రమ నిర్మణాల వైపు వెళ్లదని చూచాయగా అర్థమయింది. దీంతో పాటు ప్రయివేటు సంస్థలకు చెందిన ఆస్తులపైనే ఎక్కువ దృష్టిపెడుతూ తామేంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. హైడ్రాకు కూడా రాజకీయ రంగు పులుముకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే మల్లారెడ్డి కళాశాల విషయంలోనూ అదే జరగొచ్చు. అందుకే హడావిడిగా చేసే ఆర్భాటపు ప్రకటనలను నమ్మితే ఇలాగే ఉంటుందని సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్ పరిధిలో ఉన్నవాటిని కూల్చివేస్తామన్న హైడ్రా అధికారులు ఇప్పుడు పీచే ముఢ్ అన్నట్లుగానే కనపడుతుంది.

## అన్ని పార్టీలు బల్దియాపై గురి...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని సీట్లన్నీ గెలుచుకున్న బీఆర్ఎస్..అదే సత్తా చూపించి ఉఊఓఅ ఎన్నికల్లో కూడా పైచేయి సాధించాలని ప్లాన్ చేస్తోంది. అర్బన్ ఏరియాల్లో పట్టున్న బీజేపీ ఈసారి బల్దియా ఎన్నికలపై పెద్ద కసరత్తే చేస్తోంది. ఇక పాత పట్నంలో బలంగా ఉన్న ఎంఐఎం మేయర్ పీఠం విషయంలో కింగ్ మేకర్‌గా ఉండేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది.అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌పై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి..గ్రేటర్ హైదరాబాద్‌లో పొలిటికల్ వ్యవహారాలను తన కంట్రోల్‌లోకి తెచ్చుకునేందుకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నారు. హస్తం పార్టీ హైదరాబాద్‌లో బలహీనంగా ఉండటంతో..గ్రేటర్ పరిధిలోని కొంతమంది నేతల చేరికలతో బలోపేతం చేసే ప్రయత్నం చేశారు. ఉఊఓఅ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే హస్తం గూటికి చేరారు.మేయర్ పీఠాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. బడ్జెట్‌లో ప్రత్యేకంగా 10 వేల కోట్లు కేటాయించి..మూసీ సుందరీకరణ వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు పొలిటికల్‌గా కూడా..ఆచితూచి వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం సపోర్ట్ లేనిదే వర్కౌట్ అయ్యే పనికాదనే ఆలోచనతో..వారితో సఖ్యతగా ఉంటున్నారు. ఎంఐఎంతో కలుపుకొని వెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇప్పటికే పార్టీ క్యాడర్‌ను కూడా అప్రమత్తం చేసే దిశగా..పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వరుస సమీక్షలు చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 150 డివిజన్లకు గాను..40 డివిజన్లకుపైగా ఓల్డ్ సిటీలోనే ఉంటాయి. ఇవన్నీ కూడా ఎంఐఎంకు కంచుకోటగా ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 75ను అందుకోవాలంటే కాస్త కష్టమయ్యే పనే. అందుకే అవసరమైతే ఎన్నికల ఫలితాల తర్వాత ఎంఐఎంతో కలిసి అయినా సరే మేయర్ పీఠం దక్కించుకోవాలని కాంగ్రెస్ గట్టి కసరత్తు చేస్తుంది.

# సరస్వతి అంతర్వాహిని పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

**-రాష్ట మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మంథని/కాళేశ్వరం,జనవరి11(సూర్య రేఖ):** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయం,గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశీ,హరిద్వార్,ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్లను సమీక్షించేందుకు శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని శ్రీధర్ బాబు సూచించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని,కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు.పుష్కరాల ఏర్పట్లు,స్నాన ఘట్టాల ఆధునీకరణ,శానిటేషన్ పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణా,ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి ప్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేసారు.'స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్మించాలి,రోడ్లను పునర్మించి, విస్తరించడం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగం పూర్తి చేయాలి.పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలి. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి సిద్ధం చేయాలి.ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి



చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా ఎక్కడ రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలి.పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుంది.దేవాదాయ,నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం,ట్రాన్స్ కో,ఆర్టీసి అధికారులంతా కలిసి ఎక్కడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లలో పాలు పంచుకోవాలి. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక,ఆకర్షణీయమైన నూతన బస్ స్టేషన్ ను నిర్మించాలి.అత్యాధునిక వీధి దీపాలు,ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలి.వీటి కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి.కొత్త జనరేటర్ సెట్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలి.ఫిబ్రవరి 7 నుంచి 19 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను కూడా ఎక్కడా లోపం లేకుండా చేపట్టాలి.సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ,దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషన్ రామకృష్ణారావు,ఎస్ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్,ట్రాన్స్ కో ఎస్ఈ మల్సూర్ నాయక్,ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల,డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి,డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి,భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్,డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారుల కొరడా





**ఆరంజ్ బస్సు సీజ్**

**160 బస్సులపై కేసు నమోదు**

**రాజేంద్రనగర్,జనవరి 11** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులప ఆర్టీఏ అధికారులు కొరడా ఝులుపించారు.శనివారం ఉదయం రాజేంద్రనగర్ లోని అరంఘర్ చౌరస్తా వద్ద రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. చెన్నై, తిరువనంతపురం, పాండిచ్చేరి,మంగళూరు, మైసూరు,కన్యాకుమారితో పాటు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను ఆపి తనిఖీలు చేశారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశారు. రాజేంద్రనగర్ వద్ద 11 బస్సులపై కేసు నమోదు చేసినట్లు ఆర్టీఏ అధికారులు వెల్లడించారు.అదేవిధంగా ఆరెంజ్ బస్సును సీజ్ చేశారు.రంగారెడ్డి జిల్లా ఉప రవాణాశాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆర్టీఏ అధికారులు దాడులు నిర్వహించారు.హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 160 బస్సులపై కేసులు నమోదు చేశారు అదేవిధంగా 16 బస్సులను సీజ్ చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై మూడు రోజులుగా ఆర్టీఏ అధికారులు దాడులు కొనసాగిస్తున్నారు.సంక్రాంతి పండుగా సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఉప రవాణా అధికారి సదానందం వెల్లడించారు. నిబంధనలో ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. దీంతోపాటు పర్మిట్ కు మించి ప్రయాణికులను అదనంగా తరలిస్తే ఊరుకునేది లేదన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి**

**పెద్దపల్లి,జనవరి11(సూర్యరేఖ):** మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి అన్నారు.శనివారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్నారు.వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వడ్డే ఒబన్న జీవిత ప్రస్థానాన్ని సిబ్బంది చదివి వినిపించారు.జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి మాట్లాడుతూ..రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి మిత్రుడు,జీవితం లోనూ,పోరాటం లోనూ, మరణం లోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.1807 సంవత్సరం జనవరి 11న వడ్డె ఓబన్న జన్మించారు.చిన్నప్పటి నుంచి నరసింహారెడ్డితో స్నేహం మొదలై మరణం వరకు కొనసాగిందని అన్నారు.ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై అధికంగా పనులు విధిస్తే 1845 లో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమ ప్రారంభమైందని,వడ్డె ఓబన్న ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, బ్రిటిష్ పాలకులతో వీరోచితంగా పోరాడారని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక



నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని,అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డె ఓబన్న జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,వడ్డెర సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.


## చేనేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**ఆదర్శ కాలనీ చేనేత సహకార సంఘం(కార్వన్ శాఖ) అధ్యక్షులు పున్న కృష్ణ**



**రాజేంద్రనగర్,జనవరి11** చేనేత కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆదర్శకాలనీ చేనేత సహకార సంఘం(కార్వన్ శాఖ) అధ్యక్షులు పున్న కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ఆదర్శ కాలనీలో సంఘం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత అభయహస్తం పథకాన్ని తీసుకొచ్చింది.ఈ పథకం కింద నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం రూ.168 కోట్లు కేటాయించిందన్నారు.అనంతరం చేనేత సంఘం అధ్యక్షులు పున్న కృష్ణ మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ వల్ల ఎంతో మంది నేత కార్మికులకు మేలు జరుగుతుందన్నారు.చేనేత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందని వెల్లడించారు.రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ విజయ్ కుమార్ దామెరకు క్లౌడ్ కంప్యూటింగ్ లో పీహెచ్ఎ డిగ్రీ..



**రాజేంద్రనగర్,జనవరి11** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) హైదరాబాద్ వారు డాక్టర్ విజయ్ కుమార్ దామెరకు క్లౌడ్ కంప్యూటింగ్ పరిశోధనలో అద్భుత విజయానికి గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ఎ) డిగ్రీ ప్రదానం చేశారు.డిజైన్ ఆఫ్ ట్రస్ట్ మోడల్స్ యూజింగ్ సర్వీస్ ప్రొవైడర్ క్లెయిమ్స్ అండ్ యూజర్ రెస్పాన్స్ ఫర్ క్లౌడ్ ఎన్విరాన్మెంట్ అనే శీర్షికన ఆయన తన పరిశోధనలో క్లౌడ్ సేవల నమ్మకతను పెంపొందించడానికి వినూత్నమైన ట్రస్ట్ మోడల్స్ రూపకల్పనపై దృష్టి సారించారు.ఈ పరిశోధన డాక్టర్ నాగేష్(ప్రొఫెసర్,సిఎస్ఈ, ఎంజిఐటి)డాక్టర్ నాగరత్న (ప్రొఫెసర్, సిఎస్ఈ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, జేఎన్టీయూ)పర్యవేక్షణలో జరిగింది.డాక్టర్ విజయ్ కుమార్ దామెర ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జన్మించారు.ఆయన సింగరేణి హైస్కూల్ లో తన పాఠశాల విద్యను పూర్తి చేశారు.అనంతరం కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి,హైదరాబాదులోని సీబీఐటీ కాలేజీ నుండి ఇంజనీరింగ్ డిగ్రీ పొందారు.జేఎన్టీయూ హైదరాబాదు స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఎం.టెక్ పూర్తి చేశారు.తన గురువులు,కుటుంబసభ్యులు,సహచరుల సహకారం వల్ల ఈ విజయం సాధ్యమైందని డాక్టర్ విజయ్ కుమార్ దామెర చెప్పారు.ఈ పరిశోధన క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో మరింత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలు..

**వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్..**






**తుర్కయంజాల్,జనవరి11(సూర్యరేఖ)** స్వాతంత్ర్య సమర యోధుడు,బ్రిటిష్ వారిపై గెరిల్లా పోరాటం చేసిన వీరుడు వడ్డె ఓబన్న అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు.తుర్క యాంజాల్ మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 218 వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై వడ్దేర ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు.పల్లపు విగ్నేష్ మాట్లాడుతూ...వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమర యోధుడు బ్రిటిష్ ప్రభుత్వంపై గెరిల్లా పోరాటం చేశారని అన్నారు. అప్పటి పాలకుడు అయినటువంటి ఉయ్యాలవాడ నర్సింహ్మారెడ్డికి సర్వసైధ్యక్షుడు పని చేశారని,బ్రిటిషు ప్రభుత్వం రాయలసీమ పాంత్రంలో కరువు పరిస్థితుల ఏర్పడ గానీ పన్నులు కట్టాలని ప్రజలను ఇబ్బందులు పడుతుంటే వడ్డె ఓబన్న ప్రజలకు గట్టి పోరాటం చేశారని అన్నారు.నేటి వడ్డె ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో గండికోట సత్యం,వరికుప్పల సుధాకర్,దేరంగుల వినయ్ సాగర్,వేముల వాసు, ఇరగ దిండ్ల హరీష్,ఓర్సు శీను,బోదాసు గిరి, వరికుప్పల నవీన్,బొంత విష్ణు,వరికుప్పల వెంకటేష్, వరికుప్పల నాగేష్,ఇరుగదిండ్ల నరసింహ,తన్నీరు కృష్ణ, రమేష్,ఓర్సు శ్రీనివాస్,వరికుప్పల గణేష్, వరికుప్పల ముత్యాలు,వరికుప్పల చిరంజీవి,నర్ర శ్రీధర్,భయముత్క శ్రీనివాస్,గోగుల శ్రీను,వేముల మల్లేష్,ఇరగ దిండ్ల జానీ,తదితరులు పాల్గొన్నారు.

# సదర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు నిర్మాణ పనులు జాప్యం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నింద ఆరోపణలు తగవు..**
**త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..**



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)**దనస్కల్ రోడ్డు నిర్మాణ పనులు సదర్ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఆగిపోయాయని నిజాంపేట మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమర సేనారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన నిజాంపేట మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...నస్కల్ రోడ్డు విషయంలో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేయడం దానిపై ఆలోచించాలని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, సదర్ కాంట్రాక్టర్ కిషన్ రావు,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మంత్రివర్యులు కేటీఆర్ బంధువు కావడంతో రోడ్డు పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే విధంగా చూస్తున్నారన్నారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తేనే గుంతలు గుంతలుగా ఉన్నటువంటి రోడ్డుకు మట్టి కంకర పోసి వదిలేసారన్నారు.సంవత్సరాలు గడుస్తున్న రోడ్డు పనులు అప్పటి నుండి ఇప్పటివరకు పూర్తికాలేవన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన పనులకు బిల్లులు పెండింగ్ లో ఉండడంతో సదర్ కాంట్రాక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయక పనులను నిలిపి వేశారని ఆరోపించారు.రోడ్డు పనులు అపి కాంగ్రెస్ ప్రభుత్వంపై నింద ఆరోపణలు చేసేందుకు ఇదో కుట్ర అని,దీనిని నాలుగు గ్రామాల ప్రజలు గమనించాలన్నారు. రోడ్డు విషయంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,హనుమంతరావు,లు సదర్ కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు విరమించుకోవాలన్నారు.మెదక్ నియోజకవర్గానికి ఈశాన్యం మూలైనటువంటి నిజాంపేట మండలాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ మండలాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఆయన పూర్తి సహకారాలు ఉంటాయని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసిరుద్దీన్,వై. వెంకటేశం, లింగంగౌడ్ వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా గణపతి హోమం





**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా గణపతి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ... అయ్యప్ప స్వాములు మాలలు ధరించి 41 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాగణపతి హోమ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈనెల 15 బుధవారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరికి యాత్రకు తరలి వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురుస్వామి రామచందర్, శ్రావణ్, తాడెం తిరుపతి,సతీష్, తాడెం శ్రీకాంత్,సాయి,వీరమల్లు బాలయ్య,నాయిని వెంకటేశం కృష్ణమూర్తి,వెంకటరెడ్డి,తాడెం శ్రీనివాస్, శ్రీకర్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్థులు రిలే నిరాహార దీక్షలు

**రోడ్డు బాగోలేక ప్రమాదాల గురై ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం..**
**తెలంగాణలో మా గ్రామాలు ఉన్నాయా.! లేదా అని.? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గ్రామస్తులు..**
**రోడ్డు పనులు ప్రారంభించేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం..**



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి నస్కల్,రాంపూర్,నంద గోకుల్,నగరం,గ్రామాల మీదుగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్తులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నిత్యం ప్రమాదాలు,జరుగుతున్న ప్రాణాన్ని హరి చేతిలో పట్టుకుని ప్రయాణం చేస్తున్నామని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు.రోడ్డు బాగోలేక బస్సు ఆటో సౌకర్యాలు కూడా కరువయ్యాయని,ఆపద వస్తే గ్రామానికి అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి నెలకొందన్నారు. నస్కల్ రోడ్డు విషయంలో ఎంతోమంది నాయకులు పాదయాత్రలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మెదక్ నియోజకవర్గానికి ఈశాన్య మూలైనటువంటి మా గ్రామాలు నాశనం అవుతున్న పట్టించుకపోవడం దారుణమని,తెలంగాణ రాష్ట్రంలో మా గ్రామాలు ఉన్నాయా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని,రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేంతవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దుబాసి సంజీవ్,దేశెట్టి లింగం, దుర్గయ్య మెట్టు లింగం,అభిబ్,నరేష్ గౌడ్, అజయ్ గౌడ్,ఎల్లం యాదవ్, దేవరాజు, మనోహర్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్..



**నిజాంపేట,జనవరి11(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాతూరి నర్సింలు,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిజెపి పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మండల జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ హాజరై శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్,సిద్ధరాంరెడ్డి,లాలాగౌడ్, ఎల్లా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్,జనవరి 11(సూర్యరేఖ)** ఉప్పల్ లో బ్యాడ్మింటన్ పోటీలన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఓపెన్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - 2025 పోటీలను ఉప్పల్ విజయపురి కాలనీలోని గోవర్ధన్ బ్యాడ్మింటన్ స్టేడియంలో శనివారం చేపట్టిన పోటీలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంద మురళి కృష్ణారెడ్డి,స్వాతి,బంటి, బచ్చారాం,ఈగ శేఖర్ ముదిరాజ్, శివ, వంశిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈసీనగర్ నూతన కార్యవర్గం..



**ఉప్పల్,జనవరి 11(సూర్యరేఖ)** చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ నూతన కార్యవర్గం డాక్టర్ ఏఎస్ రావునగర్ లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ పద్మిని, కార్యదర్శి జగ్గరాజు,కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్,బిక్షపతి,సత్తి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## టేక్మాల్‌లో బీఆర్ఎస్ నేతల భారీ ర్యాలీ..



**టేక్మాల్,జనవరి11(సూర్యరేఖ)** అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని పేర్కొన్నారు.అదేవిదంగా రైతులకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని వారు మండిపడ్డారు. తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమలో మండల పార్టీ నేతలు భారీగా పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జనవరి 11(సూర్యరేఖ)** బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు గండికోట గణేష్ ఆధ్వర్యంలో చిల్కానగర్ లో ఏర్పాటు చేసిన వడ్డెర ఓబన్న చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన చేతుల మీదుగా పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి,బ్రిటీషు వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు.అలాంటి మహనీయుని చరిత్ర పుస్తకరూపంలో రావడం ఎంతో హర్షణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుంజి సంతోష్ కుమార్, ఉపేందర్, శివకుమార్,రఘూపతి రెడ్డి, ఆగంరెడ్డి, జగన్నాథ్ గౌడ్, రాజేష్ ముదిరాజ్ మొయినుద్దిన్, శ్రీరాములు, మహేందర్, రఘు, రాధాకృష్ణ, డేవిడ్, జహంగీర్, జగదీష్ ,జి.మహేష్, భాస్కర్ జంగయ్య, సోనుగౌడ్, అమరేశ్వరి, సుశీల, ప్రేమలత, జ్యోతి,సురేందర్,బి.ఎం.కిరణ్, సోను, కిరణ్, సుబ్బారావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ప్రారంభించిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)**హెచ్ బికాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని శ్రీనికేతన్ హైస్కూల్ లో విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ విద్యార్థులు ప్రదర్శించిన వంటకాలను పరిశీలించి అభినందించారు. విద్యార్థులు అన్ని పనుల్లో ముందుండాలంటే విద్యార్థి దశ నుండే అన్ని నేర్చుకోవాలని పేర్కొన్నారు.ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,స్కూల్ కరెస్పాండంట్ చిక్క నర్సింహా,ఇంచార్జి టీచర్స్ ఎం.రేణుక, లావణ్య వర్మ,మంజుల, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీకాంత్ రెడ్డి,పి. ఆర్. ప్రవీణ్, రవి, హరికృష్ణ, సంపత్,స్కూల్ యాజమాన్యం, కాలనీ స్థానికులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలి

## మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి



**ఉప్పల్,జనవరి 11 (సూర్యరేఖ)** సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాచకొండ కమీషనరేట్ పరధిలోని మల్కాజిగిరి సబ్ డివిజన్ మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి,ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిలు సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో మల్కాజిగిరి ఏసిపి పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

రాచకొండ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు,కార్పొరేట్ కంపెనీల సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు.తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని,ప్రజలు కూడా తమ కాలనీలు,ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో,కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు,కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి,రోడ్లపై నిలుపరాదు. బీరువా,లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్,పాల వారిని రావద్దని చెప్పాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన,నాణ్యమైన తలుపులతో పాటు హైఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా.? లేరా.? అనేది తెలియదు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా ఉప్పల్ సీఐ నెంబర్ 87126 62155 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నేడు ఉప్పల్ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..




**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఆదివారం 11 కె.వి.ఫెర్రో కాస్ట్ ఫీడర్,ఉప్పల్ ఐడిఏ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగయత్ ఏ.ఈ.బి. కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో ఆఫ్ టోన్,ఫెర్రో కాస్ట్, మధు ఇంజనీరింగ్ వర్క్స్,శ్రీ వెన్ ప్రింటర్స్,బాబా కంపెనీ,మురుగన్,నాందేరి లైన్,ఎగ్ వుడ్ కంపెనీ, మాంట్ బ్యాక్ కంపెనీ,హెరిటేజ్ ప్రింటర్స్,స్వామి అండ్ సన్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.విద్యుత్ వినియోగదారులు పారిశ్రామికవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## స్వామివారి సేవలో పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్..



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)** ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం లిబర్టీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి కౌన్సిలర్ తోపాటు టిపిసిసి ఫిషర్ మెన్ చైర్మన్ పాక రవిప్రసాద్ స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం రవి ప్రసాద్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన సందర్భంగా పలు ఆలయాలను బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశారని,అందుకుగాను ప్రభుత్వానికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నానని పాకా జ్ఞానేశ్వరి రవిప్రసాద్ తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన కె.వి.ఆర్.



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామ పెద్దలు కీర్తిశేషులు కాసర్ల శివ రాజయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ని కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి ప్రారంభించారు కాసర్ల శివ రాజయ్య కుమారుడు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల రవీందర్ ఈ టోర్నమెంట్ నిర్వహించారు.11వ తేదీ శనివారం నుండి 15వ తేదీ వరకు ఈ టోర్నమెంట్ ఉంటుందని కాసర్ల రవీందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నీలం చిన్నరాజులు,భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి,వేణు,రజినీకాంత్,గోవర్ధన్, లింగం,భరత్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ని కలిసిన బిజెపి మండల అధ్యక్షులు..



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)**నూతనంగా నియమితులైన వివిధ మండలాల అధ్యక్షులు శనివారం హైదరాబాదులోని ఎంపీ అరవింద్ ధర్మపురిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ జిల్లాలో బిజెపి ఎదుగుదలకు తమ వంతు కృషి చేయాలని ఎంపీ సూచించారు.రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపునకు కృషి చేయాలని అరవింద్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభు సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా 19వ వార్షికోత్సవ వేడుకలు





## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం 19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కొండ హనుమంతు,వైస్ చైర్మన్ సత్యపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వేముల సంతోష్ రెడ్డి,పిల్లి నాగరాజు, ముష్యం శ్రీను, గడ్డం పాపిరెడ్డి,నిరంజన్ చారి,మాస శేఖర్, పంగ రాజేశ్వర్ రెడ్డి,రంగా భాస్కర్ గౌడ్,మహిళా నాయకురాలు హేమలత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు జనవరి 26 టార్గెట్





## అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
## ఇందిరమ్మ ఇండ్ల పథకం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల జారీ,రైతు భరోసా..
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం,జనవరి11(సూర్యరేఖ)** జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల జారీ,రైతు భరోసా జిల్లాలో అమలు చేసే విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96 శాతం కంప్లీట్ చేయడం జరిగిందని, అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.రైతుల సంక్షేమం,నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి,లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి,తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు.డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్,ఒక కంప్యూటర్ ఆపరేటర్ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి,రమాదేవి,మైపాల్ రెడ్డి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్,డిపిఓ యాదయ్య,డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డిఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమార్ సాగర్






**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో అక్కన్నపేట ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమార్ సాగర్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కుమార్ సాగర్ మాట్లాడుతూ...గ్రామీణ క్రీడాకారులు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రికెట్ ఆడి విజేతలుగా నిలిచేందుకే వారిని ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో నాలుగు టీమ్ లు పాల్గొనడం జరిగిందని తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 11వ తేది నుండి 15వ తేది వరకు గ్రామంలో ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈ టోర్నమెంట్ లో మొదటి రోజు కేపీఎస్ టీమ్ విజేతగా నిలిచిందని వెల్లడించారు.ఐదు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామీణ క్రీడాకారులు,వివిధ గ్రామాల ప్రజలు వీక్షించి విజయవంతం చేయాలని తెలిపారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గులు..

**అత్తాపూర్ సూర్యభగవాన్ దేవాలయంలో ముగ్గుల పోటీలు..**

**పాల్గొని బహుమతిని అందించిన కస్తూరి నరేందర్**





**రాజేంద్రనగర్,జనవరి11** మన సంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి ఉత్సవాలు ఉట్టిపడేలా చేస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి నరేందర్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు రకాల ముగ్గులను వేశారు.సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేసిన ఈ ముగ్గులను చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. మన సంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేసే ఇలాంటి పోటీలలో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే ఇంటిముందు ముగ్గులతో మహిళలు అందరికీ ఆహ్వానం పలుకుతారని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.మొదటి బహుమతి రూ.10 వేలను సాహితీ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పాశం మధుసూదన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మంగళరం గోవర్ధన్ రెడ్డి,భాస్కర్ గౌడ్,బోయ రమేష్,ప్రవీణ్ రెడ్డి,రవీందర్ గౌడ్,లలిత,రమాదేవి,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చొరవతో రోడ్డు సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు..

**వర్షం వ్యక్తం చేసిన సీతారాం దూళిపాల**



**గండిపేట్,జనవరి11** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు.ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పైప్ లైన్ రోడ్డులో లాలమ్మ గార్డెన్ హుడా కాలనీ కూడలిలో రహదారి పాడైపోవడంతో ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.దీంతో బుద్దోలు బాబు,మాల్యాద్రి నాయుడు,అందే లక్ష్మణరావు,సంగం శ్రీకాంత్,శ్రీనివాస్ చారి ల దృష్టికిసమస్య వచ్చిందని అన్నారు.వారు వెంటనే సమస్యను తనకు తెలియజేశారని తక్షణమే పార్టీ నాయకులతో కలసి మున్సిపాలిటీ అధికారులు,జలమండలి విభాగం అధికారులకు సమస్యను వివరించామని అన్నారు.ఈ మేరకు వినతిపత్రాన్ని సైతం అందించినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరడంతో వారు సమస్య పరిష్కారానికి పూనుకున్నట్లు వివరించారు.ఈ మేరకు అధికారుల చొరవను ఆయన ప్రశంసించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని అన్నారు.ఎలాంటి సమస్యలు ఎదురైన వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## ఘనంగా వడ్డే ఓబన్న 218 వ జయంతి




**ఇబ్రహింపట్నం,జనవరి11(సూర్య రేఖ)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218 వ జయంతి శనివారం సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కేషరామ్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు.ఈ ఉద్యమానికి ఓబన్న చిన్న,సన్నకారు,మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి వీరోచిత పోరాటం చేశారని కార్యక్రమంలో పాల్గొన్న కుల సంఘం నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారులు కేశరామ్, మాధవరెడ్డి,పల్లపు రమేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం,ఓర్సు శ్రీనివాస్,కుమార్,రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేరంగుల రూప మహేశ్వరి,జిల్లా అధ్యక్షులు దండుగుల వెంకటరమణ, వరికుప్పల తిరుమలేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండుగుల దేవేందర్,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేరంగుల జ్యోతి,వరికుప్పల సుధాకర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**ఉప్పల్,జనవరి11(సూర్యరేఖ)** పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్-2025 ను ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ , రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు,రామంతపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిక్క సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి గుండ్ల రవీందర్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గజం మురళి,సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్,సలహాదారు పివి రామనర్సయ్య,సమన్వయ కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య, వైస్ చైర్మన్ వనం యాదగిరి, వర్కాల స్వామి,రాపోలు బిక్షమయ్య,కొండ కృష్ణమూర్తి, వర్కాల పెంటయ్య, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, చెన్న వీరేశం,సిరిపురం ఉపేందర్,తిరందాస్ వెంకటేష్,సంయుక్త కార్యదర్శిలు మిర్యాల శ్రీమన్నారాయణ, సంగిశెట్టి యాదగిరి,సిరిసాల విజయ ప్రకాష్,ఉలుగొండ నారాయణ దాస్, కార్యనిర్వాక కార్యదర్శిలు గుజ్జ రమేష్,సంఘం వేణు హనుమాన్ల నరసింహ,చింతకింది ప్రవీణ్, రామంతపూర్ పద్మశాలి యువజన సేవా సంఘం అధ్యక్షులు మునగపాటి నరసింహ, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు సిరిపురం ఆనంద్ కుమార్ సలహాదారు, ఆలే రమేష్,చెడుదీపు గోపి సంగిశెట్టి యాదగిరి పాల్గొన్నారు.

# ఈనెల 25న జరిగే మందకృష్ణ మాదిగ జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఈనెల 25వ తేది ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ విషయంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం ఏ విధంగా విజయవంతం చేయాలనే దాని కోసం శనివారం రామాయంపేట పట్టణంలో మాదిగ ఉపకులాల నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ హాజరై మాట్లాడారు.ఈ సమావేశానికి జిల్లాలోని మాదిగ ఉపకులాల నాయకులు ఉమ్మడి రామాయంపేట, నిజాంపేట మండలాల రాజకీయ నాయకులు మాదిగ ఉప కులాల నాయకులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లద్ద నర్సింలు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మిస్సన్నగల్ల మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్యాల కిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి ఎన్ యల్ డి సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అస్త్రగళ్ల బాలరాజు మాదిగ, నిజాంపేట మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్ మాదిగ, మిద్యశాంతి కుమార్,బొర్ర అనిల్ కుమార్,కౌన్సిలర్ విహెచ్పిఎస్ నాయకులు గంగాపురం సంజు మాదిగ, ఏకే రాజు మాదిగ,మాదిగ జేఏసీ నాయకులు కర్రె రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం ఇచ్చినోళ్లను అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్‌దే








**రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ సర్కార్..**
**పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తాండ్లంటే దౌర్జన్యం చేస్తరా..**
**నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి,మంత్రి**
**అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసమే పోరాటం చేస్తా..**
**ఏడాదిలో ప్రజల విశ్వాసం కోల్పోయిన రేవంత్ సర్కార్..**
**సమస్య తీవ్రతను గ్రహించి వెంటనే పరిష్కరించాలి..**
**మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుధనాచారి**

**మంథని,జనవరి11(సూర్యరేఖ)**ఎవరైతే అధికారం ఇస్తరో వాళ్ల బాగోగులకు బిన్నంగా ఆర్తనాదాలు కల్పించి అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మాజీ శాసన సభాధిపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనాచారి అన్నారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న మహాదేవ్‌పూర్ మండలం ఎల్కేశ్వరం,సూరారం గ్రామాల్లో చిన్న కాళేశ్వరం భూనిరాస్వితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టనష్టాలను అనుభవించారన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలను అనేక అన్యాయాలకు గురి చేసిందన్నారు. అయితే వీటన్నింటికి పరిష్కారం ఒక్క తెలంగాణరాష్ట్ర ఏర్పడటమే అని గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధన జీవితాశయంగా చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ఉద్యమ శక్తికి తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ఇచ్చిందన్నారు. అయితే దేశం,రాష్ట్రంలో అత్యధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని బతికుతున్న తరుణంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఏ రోజు రైతు సుఖంగా ఉన్న సందర్భాలు లేవన్నారు. సాగునీరు, కరెంటు, విత్తనాలు, ఎరువులు,గిట్టుబాటు ధర కోసం గోసపడ్డారని, ఒక సందర్బంంలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితులు తీసుకువచ్చారన్నారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుల ప్రయోజనాల కోసం అనేక మంచి నిర్ణయాలు తీసుకున్నారని,ఆ నిర్ణయాలు ప్రతి రైతు గుండెపై చేయి వేసుకుని ఆనందంగా ఉన్నారన్నారు.బారీ ప్రాజెక్టుల నిర్మాణం, 24గంటల కరెంటు,సాగునీరు, చెరువులు,కొనుగోలు కేంద్రాలు,ధాన్యంనిల్వ చేసేందుకు గోదాంల నిర్మాణాలు చేశారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులు ఒక్కచోట కూర్చుండి చర్చించుకునేలా రైతు వేదికలకు శ్రీకారం చుట్టిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. కానీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంలోనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో రైతుభరోసా,రైతు రుణమాఫీ పేరు చెప్పిమోసం చేశారని, ఈనాడు మహాదేవ్‌పూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని అన్యాయం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తమకు నష్టపరిహారం అందలేదని,అన్యాయం జరుగుతుందని మొరపెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యం చేయిస్తరా అని ఆయన అసహనం వ్యక్తం చేశారు.రైతులు ఆందోళనలు చేసే పరిస్థితికి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి,ఈ ప్రాంత మంత్రి నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.తాము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల కోసమే పోరాటం చేస్తున్నామని,కేసీఆర్ నాయకత్వంలో ప్రజా ప్రయోజనాలేముఖ్యమన్నారు. చిన్న కాళేశ్వరం భూనిర్వాసితుల ఆందోళనల తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని,ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రిగా శ్రీధర్‌బాబుకు ఉందన్నారు.ఏడాదిలోనే ఇంత దిగజారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని,కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్మూలణాత్మమైన వైఖరి అని,అన్నింటికి పరిష్కారం పోలీసులే అని బావిస్తోందని,ప్రజలను అణిచివేయాలని చూస్తే తగినబుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

## వన దుర్గామాతను దర్శించుకున్న మహబూబ్ నగర్ జిల్లా జడ్జి



**కొల్చారం,జనవరి11(సూర్య రేఖ)** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వరం దుర్గామాతను మహబూబ్నగర్ జిల్లా,సెక్షన్ జడ్జి బి.పాపిరెడ్డి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం తరపున ఉద్యోగి ప్రతాప్ రెడ్డి జడ్జి దంపతులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకుడు గాంధీ నాయక్..



**కామారెడ్డి,జనవరి11(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి గాంధీ నాయక్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఇంటిల్లిపాది అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు భోగి సంక్రాంతి కనుమ పండుగలను జరుపుకోవడం మన అందరి సాంప్రదాయమని గాంధీనాయక్ అన్నారు. ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవనం గడపాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే ప్రజలు స్నేహపూర్వకంగా సోదర భావంతో మెలగాలని కోరుకున్నారు.జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క మల్లేశం గాంధీ నాయక్ పాల్గొన్నారు

## స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు..






**రాజేంద్రనగర్,జనవరి11** స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మణికొండ వాల్ బ్యాడ్మింటన్ ముఖ్య సలహాదారుడు అందే లక్ష్మణరావు సూచించారు.స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా గట్టుప్పల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్ ని నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా మన జిల్లాల నుంచి 16 జట్లు పాల్గొంటున్నట్లు మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ముఖ్య సలహాదారులు అందే లక్ష్మణరావు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ బ్యాడ్మింటన్ పోటీని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.యువత స్వామి వివేకానంద ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ గా శ్రీనివాసరావు,జట్టు సభ్యులుగా రమేషు,గోపి, ప్రశాంత్,నవీన్,హసీము,సీతారామరాజు,హరినాద్ రెడ్డి,రామ్ రెడ్డి,శశిధర్ లు పాల్గొంటున్నారని వారందరు సమయ పాలనతో కలసి కట్టుగా ఐక్యమత్యంగా ఆడి బహుమతి గెలుచుకునీ రావాలని వీ.ఆర్.4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి దిలీప్ కక్కడ్ ఆకాంక్షించారు.

# కొల్చారం రేణుకా మాత ఆలయంలో చోరీ





**కొల్చారం,జనవరి11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారంలోని శ్రీ రేణుకా మాత ఆలయంలో దొంగలు పడి బంగారు నగలు, నగదును దోచుకెళ్లిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.ఆలయ మండపంలోకి ప్రవేశించి దొంగ ఎస్ఎస్ డోర్ ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారం ను ధ్వంసం చేసి హుండీలోని నగదును అమ్మవారి రెండు ముక్కుపుడకలను దోచుకెళ్లారు.కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఎస్ డోర్,తలుపు ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి లోనికి వెళ్లిన దొంగలు మండపంలోని హుండీని ఆలయానికి కొద్ది దూరం వరకు తీసుకెళ్లారు. తాళం పగులగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు.కొల్చారం గౌడ సంఘం సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మమ్మద్ గౌస్ తెలిపారు.క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు.ఆలయంలోని అన్ని సీసీ కెమెరాల లైవ్ ఫుటేజీని పరిశీలించగా ఆలయ మండపంలోని సీసీ కెమెరాల్లో దొంగతనం జరిగిన తీరు




రికార్డు అయింది. ఒక వ్యక్తి తలుపు పగలగొట్టి హుండీ తీసుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయింది. త్వరలో నే దొంగలను పట్టుకుంటామని ఎస్సై మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదిలో పూర్తి చేస్తమని విఫలమైన మంత్రి






**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం..**

**మంథని,జనవరి11(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే,మంత్రి ఆ విషయంలో విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామన్న విషయంపై మంత్రిని ప్రతిపక్ష హోదాలో తాము ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా పని చేయాల్సిన మంథని ఎమ్మెల్యే ప్రజలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆనాడు పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం తక్కువ వస్తుందని, ఎక్కువ ఇప్పిస్తానంటూ మానిఫెస్టోలో చెప్పిండని,కానీ ఈనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అసలు పరిహారం అందలేదని రైతులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు.రైతుల సమస్యపై భూపాలపల్లి,పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో ఎక్కడైనా రైతుల కలిసి సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.మంత్రిగా రైతుల కోసం అవసరమైతే ఒక జీఓ తీసుకువచ్చి న్యాయం చేయాల్సింది పోయి నిత్యం సీఎం పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నాడని విమర్శించారు. ఎమ్మెల్యేను, ఎమ్మెల్యే కుటుంబాన్ని నమ్మితే మోసపోయి గోసపడ్తమని అనేక మార్లు తాను చెప్పానని,కానీ ప్రజలు నమ్మి వాళ్లకే అధికారం ఇస్తే కనీసం అధికారం ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు.యాసంగి పంటకు సాగునీరు వస్తలేవని మొత్తుకున్నా పట్టించుకోవడం లేదని, కనీసం జిల్లా కలెక్టర్లు కూడా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 250 కిలోమీటర్ల మేర భూసేకరణ చేశామని,ఎక్కడా ఎలాంటి సమస్య రాలేదన్నారు.తాను ఎమ్మెల్యే రైతుల వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని వాళ్ల అభిష్టం మేరకు పరిహారం ఇప్పించామన్నారు.కానీ ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం ఏ ఒక్క రోజు కూడా రైతుల సమస్యలపై స్పందించడం లేదని, పోలీస్ పహారాలో వచ్చివెళ్తున్నారని అన్నారు.ప్రతి ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలు, రైతుల గురించి ఆలోచనచేయాల్సిన బాధ్యత మంథని ఎమ్మెల్యేపై ఉందన్నారు.ప్రాజెక్టు పనులు చేపట్టిన ఏజెన్సీ సైతం రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తర్వాతనే పనులు చేయాలని ఆయన సూచించారు. పోలీస్ పహారాలో పనులు కొనసాగిస్తామంటే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# సీనియర్ సిటిజన్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి పనులు చేపడతాం

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**

**ఉప్పల్,జనవరి 11(సూర్యరేఖ)**దనాచారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించి త్వరలోనే పనులు చేపడతామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు.నాచారం డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ను వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అందజేశారు.ఈ సందర్భంగా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సీనియర్ సిటిజన్స్ కోసం నిర్మించాలని తలపెట్టిన భవనం నిర్మాణ పనులకు తొందరగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తప్పకుండా సీనియర్ సిటిజన్స్ కొరకు భవనం నిర్మించి తొందర్లోనే అందజేస్తామని హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.వి.ప్రేమ్ కుమార్,ప్రధాన కార్యదర్శి పడాల సాయిబాబా,వైస్ ప్రెసిడెంట్ వి.నాగేశ్వర్,జాయింట్ సెక్రెటరీ ఆర్. జగన్నాథమ్,ఆర్థిక కార్యదర్శి జి.శ్రీశైలం,కార్యవర్గ సభ్యులు పోచయ్య,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ 9 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన పుట్ట మధుకర్..




**మంథని,పెద్దపల్లి(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహలో ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ క్యాలెండర్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిన గొప్ప ఛానల్ ప్రైమ్ 9 న్యూస్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైమ్ 9 న్యూస్ మంథని నియోజకవర్గ రిపోర్టర్ గట్టు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి..

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్**




**తుర్కయంజాల్,జనవరి11(సూర్యరేఖ)** తుర్కయంజాల్ లోని ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఎనిమిదవ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. నేటి సమాజంలోని విద్యార్థులు సెల్ ఫోన్ తో పాటు టీవీలకు అంకితం అవుతున్నరని,విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టేందుకు తల్లిదండ్రులకు చాలెంజింగ్ గా మారిందని తెలిపారు.విద్యార్థులకు ఇలాంటి ఒత్తిడి లేకుండా విద్యనందించేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలని కోరారు. పాఠశాలలోఉన్నత విద్య చదువుతున్న విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.క్రమశిక్షణ, సమయాపాలన పాటించినప్పుడే విద్యార్థులు తమ గోల్స్ సాధించగలుగుతారని తెలిపారు.కాగా శుక్రవారం రాత్రి జరిగిన వార్షికోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టరెడ్డి హాజరై వార్షికోత్సవాలను ప్రారంభించారు.చదువుతోపాటు అన్ని రంగాలను నైపుణ్యం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ రాఘవరెడ్డి,డైరెక్టర్ సుధీర్, ప్రిన్సిపల్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి ముగ్గులు..

**అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో ముగ్గుల పోటీలు..**

**పాల్గొని బహుమతిని అందించిన కస్తూరి నరేందర్**






**రాజేంద్రనగర్,జనవరి11** మన సంస్కృతి సాంప్రదాయాలను సంక్రాంతి ఉత్సవాలు ఉట్టిపడేలా చేస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి నరేందర్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు రకాల ముగ్గులను వేశారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేసిన ఈ ముగ్గులను చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసే ఇలాంటి పోటీలలో పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే ఇంటిముందు ముగ్గులతో మహిళలు అందరికీ ఆహ్వానం పలుకుతారని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.10 వేలను సాహితీ అందుకున్నారు.రెండవ బహుమతి రూ.6000 కీరణ్మయీ,మూడవ బహుమతి రూ.5000 ప్రేమలత,నాల్గవ బహుమతి రూ.3000 నిత్య, ఐదవ బహుమతి రూ.2000 రూపాయలు నందినిలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళ్లు గీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్దగౌని భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొంది ప్రవీణ్ రెడ్డి,రవి గౌడ్,మహేందర్,రమాదేవి మధుబాబు,కన్నయ్య, భీమన్న,కృష్ణ మూర్తి,కవిత,మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ వాళ్లు తిండి అయినా మానేస్తారు కానీ సినిమాలు చూడడం మానరు



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.

## బాక్సాఫీస్‌పై 'గేమ్ ఛేంజర్' దండయాత్ర.. మొదటి రోజే రూ.186 కోట్లు



రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్.. సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే!



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో తారక్ సినిమా చేయబోతున్నాడు. రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను సంక్రాంతి అనంతరం జనవరి 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ స్టార్ట్ అవ్వనున్నట్లు ఇందులోనే ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 7 నెలలలో ఈ సినిమా షూటింగ్‌ని కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతి లోపు సినిమాను తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## పెళ్లైన మూడేళ్లకే విడాకులు

### ఇప్పుడు మరొకరిని ప్రేమించి, పెళ్లాడింది..



నిన్నమొన్నటివరకు కనిపించిన చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు కనబడుటలేదు. సినిమాలకు దూరంగా ఫ్యామిలీతో గడిపేస్తున్నారు. వరుస సినిమాతో హీరోయిన్స్ గా అలరించిన చాలా మంది భామలు ఇప్పుడు సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. అలంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఒకరు. తెలుగు, తమిళ్, మలయాళ భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఇక తెలుగులో ఆరు సినిమాలే చేసింది. కానీ స్టార్ హీరోయిన్ రేంజ్ లో క్రేజ్ సొంతం చేసుకుంది. నటనతోనే కాదు అందంలోనూ ఈ అమ్మడు అప్సరసే.. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ హీరోల సరసన నటించింది. కానీ ఇప్పుడు ఊహించని విధంగా టాలీవుడ్ కు దూరం అయ్యింది. ఓ దర్శకుడిని ప్రేమించి పెళ్లాడింది. కానీ వీరికాపురం కొన్నాళ్లే నిలబడింది. మూడేళ్లకే మొగుడికి విడాకులు ఇచ్చేసింది. ఆతర్వాత మరోసారి ప్రేమలో పడి పెళ్లి చేసుకొని పిల్లాడిని కూడా కనేసింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు తన క్యూట్ నెస్ తో ప్రేక్షకులను కట్టిపడేసిన అమల పాల్. ఈ ముద్దుగుమ్మ ముందుగా మైన అనే తమిళ్ డబ్బింగ్ సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో డీ గ్లామర్ లుక్ లో నటించి ఆకట్టుకుంది. తెలుగులో నాగ చైతన్య హీరోగా నటించిన బెజవాడ సినిమాతో అడుగుపెట్టింది. ఆ సినిమా తర్వాత సిద్దార్థ్ తో చేసిన లవ్ ఫెయిల్యూర్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది అమలా పాల్. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు క్యూ కట్టాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన నాయక్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన ఇద్దరమ్మాయిలతో సినిమాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి ఆతర్వాత తెలుగులో అనుకున్నంతగా ఆఫర్స్ రాలేదు. నానితో చేసిన జెండాపై కపిరాజు సినిమా వచ్చివెళ్లిన విషయం కూడా చాలా మందికి తెలియదు. అలాగే పిట్ట కథలు అనే సినిమా చేసింది. ఆతర్వాత ఎక్కువగా తమిళ్, మలయాళ సినిమాల పైనే ద్రుష్టి పెట్టింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ తమిళ్ దర్శకుడు ఎల్ విజయ్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. 2014లో పెళ్లి చేసుకున్న ఈ జంట.. ఆతర్వాత 2017లో2017లో మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత ఆమె నటుడు జగత్ దేశాయ్ ను 2023 నవంబర్ 5న వివాహం చేసుకుంది. వీరికి ఇటీవలే ఓ బిడ్డకూడా జన్మించింది.



## 'లవ్ టుడే' బాలీవుడ్ రీమేక్‌లో శ్రీదేవి చిన్న కూతురు

దివంగత నటి శ్రీదేవి కుమార్తెలు ఇండస్ట్రీలో బిజీ అవుతున్నారు. ఇప్పటికే పెద్ద కూతురు జాన్వీకపూర్ బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో సినిమాలు చేస్తుంది. రీసెంట్‌గా దేవరతో హిట్ కూడా అందుకుంది. ఈ క్రమంలోనే శ్రీదేవి చిన్న కూతురు ఖుషి కపూర్ కూడా వరుస అవకాశలతో బిజీ అవుతుంది. 'ది ఆర్చీస్' తో నటిగా తెరంగేట్రం చేసిన ఖుషి కపూర్ 'లవ్యాపా' అంటూ మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆమిర్‌ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ ఈ సినిమాలో హీరోగా నటిస్తుండగా.. అద్వైత్ చందన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకున్న లవ్ టుడే సినిమాకి ఈ చిత్రం రీమేక్‌గా వస్తుంది. ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కల్పతి ఎస్. అఘోరం, కల్పతి ఎస్. గణేష్, కల్పతి ఎస్. సురేష్‌తో పాటు ఫ్రోస్ట్ పాయ సృష్టి బెహల్, భావన తల్వార్, మధు మండేనా సంయుక్తంగా నిర్మిస్తుండగా.. ఖుషీ కపూర్, జునైద్ ఖాన్, గ్రుషా కపూర్, అశుతోష్ రాణా, తన్వికా పార్లికర్, కికు శారదా, దేవిషి మందన్, ఆదిత్య కులశ్రేష్ట్, నిఖిల్ మెహతా, జాసన్ థామ్, యూసుస్ ఖాన్, యుక్తం ఖోల్సా, కుంజ్ ఆనంద్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో పోషిస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,